# జిల్లాలో ఎరువులకు కొరత లేదు రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు : కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ,పెన్ పవర్, ఆగస్టు 6 :** జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. గురువారం నందిగామలోని శ్రీ మణికంత సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఎరువుల పంపిణీ విధానం, ధరల పట్టికలు, హెల్ప్‌లైన్ వివరాలు, రైతుల పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు కేటాయించిన ఎరువుల వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతు తన అర్హత మేరకు అవసరమైన సమయంలోనే ఎరువులు పొందవచ్చని, ఒకేసారి మొత్తం కోటాను తీసుకోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వాడొద్దని సూచిస్తూ, పచ్చిరొట్ట పంటలు, పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఏలినినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. అనంతరం రాఘవాపురంలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి సాగు విధానాలు, దిగుబడులు, మార్కెట్ అవకాశాలపై ఆరా తీశారు. సేంద్రియ ఉత్పత్తులకు ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎ. అనిల్ కుమార్, తహసీల్దార్ నూతక్కి సురేష్ బాబు, ఎంపీడీవో వరప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యానికి చేనేతే బలమైన అస్త్రం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్



**విజయవాడ,పెన్‌పవర్, ఆగస్ట్ 06:** వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన వ్యాసంలో ఆయన మాట్లాడుతూ, భారత చేనేత సంప్రదాయం దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక మాత్రమే కాకుండా గ్రామీణ ఉపాధి, మహిళా సాధికారత, స్వావలంబనకు బలమైన ఆధారమని తెలిపారు. దేశంలో 35 లక్షలకు పైగా నేత కార్మికులు, అనుబంధ వృత్తిదారులు చేనేతపై ఆధారపడి జీవిస్తున్నారని, వారిలో 72 శాతం మంది మహిళలేనని వెల్లడించారు. గత దశాబ్దంలో కేంద్ర ప్రభుత్వం చేనేత క్లస్టర్లు, ఆధునిక మగ్గాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, జీఐ ట్యాగ్ ఉత్పత్తులు, హ్యాండ్లూమ్ మార్క్, మార్కెట్ అనుసంధానం వంటి కార్యక్రమాలతో రంగాన్ని బలోపేతం చేసిందన్నారు. ఆధునిక సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ మార్కెటింగ్ ద్వారా భారత చేనేత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి నేత కార్మికుడు గౌరవప్రదమైన ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, చేనేతను "హ్యాండ్మేడ్ ఇన్ ఇండియా" అనే ప్రపంచస్థాయి బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా ఒక నేత కార్మికుడి జీవనోపాధికి అండగా నిలబడటమే కాకుండా, భారతీయ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిచెప్పినట్లవుతుందని గిరిరాజ్ సింగ్ పిలుపునిచ్చారు.

# పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో వేగం

## 1,504 నివాస యూనిట్ల నిర్మాణానికి సిపి డబ్ల్యూ డి ఈ-టెండర్లు



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 06 :** అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించనున్న జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ ( జి పి ఆర్ ఏ ) గృహ సముదాయానికి కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ (సీపీ డబ్ల్యు డ్ ) టెండర్లు ఆహ్వానించింది. రూ.1,083 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 11 హై-రైజ్ టవర్లలో మొత్తం 1,504 నివాస యూనిట్లు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు టెండర్ దశకు చేరుకోవడంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతర సమన్వయం, కేంద్ర శాఖలతో చర్చలు, ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేక పర్యవేక్షణ కీలకంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. తుళ్లూరు మండలం ఐనవోలు గ్రామంలో ఇపీసీ మోడ్‌లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును 28 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గెస్ట్ హౌస్, కమ్యూనిటీ హాల్, డబుల్ లెవల్ బేస్‌మెంట్ పార్కింగ్, రూఫ్‌టాప్ సోలార్, హైస్పీడ్ లిఫ్టులు, సీసీటీవీ , స్టఫ్ , గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో ఆధునిక వసతులు కల్పించనున్నారు. ఈ-టెండర్ పోర్టల్‌లో బిడ్ల సమర్పణకు ఆగస్టు 28, 2026 వరకు అవకాశం ఉండగా, ఆగస్టు 12న హైదరాబాద్‌లో ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అత్యాధునిక నివాస వసతులు అందుబాటులోకి రావడంతో పాటు పరిపాలనా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కానున్నాయి.

# చేనేతలపై కూటమి ప్రభుత్వానికి కపట ప్రేమ

## వైఎస్సార్సీపీ చేనేత నాయకుల విమర్శలు




**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 6 :** చేనేత కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించి, ఇప్పుడు కపట ప్రేమ ప్రదర్శిస్తోందని వైఎస్సార్సీపీ చేనేత నాయకులు విమర్శించారు. చేనేతల సమస్యలపై గురువారం చీరాలలోని వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ దేవంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్రతో పాటు పలువురు చేనేత నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 'నేతన్న నేస్తం' పథకం ద్వారా ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.24 వేల చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.1.20 లక్షలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ముందుగానే నిధులు విడుదల చేసి చేనేత కుటుంబాలను ఆదుకున్నారని, అలాగే ఆప్కో ద్వారా రూ.100 కోట్ల విలువైన వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు 'యువగళం' పాదయాత్ర సందర్భంగా ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం వేలాది మంది అర్హులను జాబితా నుంచి తొలగించి కేవలం 51 వేల మందికే పరిమితం చేశారని విమర్శించారు. గత రెండేళ్లుగా 'నేతన్న నేస్తం' నిధులు విడుదల కాకపోవడంతో చేనేత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇవ్వని హామీని ఇప్పుడు అమలు చేస్తున్నట్లు ప్రకటిస్తూ చేనేతలపై కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. చేనేతలపై ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే గత రెండేళ్ల బకాయిలతో పాటు ప్రస్తుత ఏడాది ఆర్థిక సాయాన్ని కలిపి ఒక్కో అర్హత కలిగిన లబ్ధిదారుకు రూ.75 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే జీఎస్టీ మినహాయింపు, రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆరోపించిన వారు, అద్దె ఇళ్లలో నివసిస్తున్న చేనేత కార్మికులను గుర్తించి సొంత ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చేనేతలకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, చేనేత ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీ గూటికి చేరిన 25 వైసీపీ కుటుంబాలు

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 06 :** పట్టణంలోని సుగాలీకాలనీ, భావనారుషి నగర్ కు చెందిన బుసి అశోక్ మరియు 25 వైసీపీ కుటుంబాలు, గురువారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో టీడీపీలో చేరాయి. కూటమి ప్రభుత్వంలో, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రజలు అడిగే అభివృద్ధిని అందించడంలో చురుగ్గా వ్యవహరిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో చూడని అభివృద్ధిని, పట్టణంలో ఈ రెండేళ్లలో చూసినట్టు టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు తోట బ్రాహ్మస్వాములు, తోట సత్యం, ఇనగంటి జగదీష్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

## సెంట్రల్ ఆంధ్ర

ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా భుజించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



**విజయవాడ, పెన్ పవర్,ఆగస్టు 6 :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా భుజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. సమతుల ఆహారం విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని, విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కూడా ఇది ఎంతో అవసరమని పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నారా అనే అంశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వంట ప్రక్రియ, నిల్వల పరిస్థితి తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఆహార నిల్వల రిజిస్టర్లు, స్టాక్ నిర్వహణ, విద్యార్థుల హాజరు నమోదులను కూడా తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రత్యేక శ్రద్ధతో పోషక విలువలు కలిగిన సమతుల ఆహార మెనూను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలలోనే భుజించాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసం కూడా మెరుగుపడి చదువులో మంచి ప్రతిభ కనబరచడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా బాలికలు మధ్యాహ్న భోజనాన్ని నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పాఠశాలలోనే భుజించాలని కలెక్టర్ సూచించారు. పెరుగుతున్న వయస్సులో సరైన పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ఆధునిక వసతులను కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అర్హత కలిగిన, నైపుణ్యం గల ఉపాధ్యాయులను నియమించి బోధన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడేలా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతోందన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో ఎ.అనిల్ కుమార్, తహసీల్దార్ నూతక్కి సురేష్ బాబు, ఎంపీడీవో వరప్రసాద్, ఎంఈఓ పద్మ, రెవెన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కల్పించాలి

## భూ సమీకరణ చేయాలి : జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ



**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 6 :** సి.ఆర్.డి.ఏ రెండవ విడత భూ సమీకరణలో భాగంగా రైతులకు అవగాహన కల్పించాలని, భూ సమీకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. భూ సమీకరణపై సి.ఆర్.డి.ఏ కార్యాలయంలో గురువారం సమీక్షించారు. నోటిఫై చేసినహౌహౌభూముల సమీకరణ ఆవశ్యమని అందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రికార్డు ప్రకారం భూమి వివరాలు, భౌతికంగా ఉన్నహౌహౌభూమి వివరాలు సరిపోతే సమీకరణ చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ లు ఎ.భార్గవ తేజ, కొల్లాబత్తుల కార్తీక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారులు, సి.ఆర్.డి.ఏ డిప్యూటీ కలెక్టర్ లు, సంబంధిత మండల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఈ నెల 7న పెనుగంచిప్రోలులో ప్రత్యేక గ్రీవెన్స్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 06:** ఈ నెల 7వ తేదీ శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం పెనుగంచిప్రోలులోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని స్థానిక ప్రజల నుంచి అధికారులు అర్జీలను ఉదయం 10 గంటల నుంచి స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# వైసీపీ పాలనలోనే అక్రమ కేసులు బనాయించి వేధించారు

## ఉమ్మడి కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 06 :** రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల పాలనలోనే ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై వేల సంఖ్యలో అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేశారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన అన్నారు. గురువారం అయినా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో (2019--2024) తెలుగుదేశం పార్టీ నాయకులపై 591 కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని తెలిపారు. అలాగే జనసేన నాయకులపై 24, బీజేపీ నాయకులపై 16, కాంగ్రెస్ నాయకులపై 12 కేసులు నమోదయ్యాయని చెప్పారు. వివిధ పార్టీల కార్యకర్తలపై సుమారు 1,969 కేసులు నమోదు చేసి, 2,370 మందిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రేరితంగా 3 వేలకుపైగా అక్రమ కేసులు నమోదైనట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో వెల్లడించారని అన్నారు. ఈ వివరాలు వైట్‌పేపర్ రూపంలో కూడా సమర్పించబడ్డాయని గుర్తుచేశారు. నరసరావుపేట నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నదని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హయాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. తనపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 కేసులు నమోదు చేశారని, 2019 ఎన్నికలకు ముందు తనపై ఒక్క కేసు కూడా లేదని చెప్పారు. నమోదైన కేసుల్లో చాలా వరకు తీవ్రమైన ఐపీసీ సెక్షన్లు చేర్చారని ఆరోపించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం గంజాయి కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే అరవింద బాబు విమర్శించారు. గంజాయి సీజర్లు, సంబంధిత కేసులు గణనీయంగా పెరిగాయని, గ్రామీణ ప్రాంతాల్లో సైతం గంజాయి సులభంగా లభించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నరసరావుపేట ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వంలో గంజాయి, అక్రమ ఇసుక రవాణా, భూ కబ్జాలతో ప్రజలు భయభ్రాంతులయ్యారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రెడ్‌బుక్ రాజకీయాలు అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలోనే గొడ్డలి వేటు రాజకీయాలు, అక్రమ కేసులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని ఆరోపించారు. ప్రజలు వాటిని తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై దృష్టి సారించిందని, తప్పుడు ఆరోపణలు చేయడం మానుకుని ప్రజా ప్రయోజనాలపై ప్రతిపక్షం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూసించారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్ష



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 6:** చీరాల మండలం రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈ దీక్ష చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గానికి చెందిన పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల రెడ్ క్రాస్ భవనంలో నేడు ఉచిత హోమియో వైద్య శిబిరం



**బాపట్ల, పెన్ పవర్, ఆగస్టు 6:** బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో శుక్రవారం (ఆగస్టు 7) ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఓపీ సేవలతో పాటు ప్రత్యేక హోమియో వైద్య సేవలను కూడా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన నెలసరి సమస్యలు, అధిక రక్తస్రావం, తెల్లబట్ట, గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్, రొమ్ములో గడ్డలు, అండాశయంలో నీటి బుడగలు (పీసీఓడీ), గర్భస్రావాలు, గర్భిణీల ఆరోగ్య సమస్యలు, సంతానలేమి తదితర గైనకాలజీ విభాగ సేవలను డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి అందించనున్నట్లు తెలిపారు. అలాగే చిన్నపిల్లల ఎదుగుదల లోపాలు, బుద్ధిమాంద్యం, అతిచురుకుదనం (ఏడీహెచ్‌డీ), ఆటిజం (ఏఎస్‌డీ), మట్టి, బలపం, బియ్యం తినే అలవాటు, మాటలు, నడక, పళ్ల ఆలస్యంగా రావడం, నిద్రలో పక్క తడపడం, మతిమరుపు, పాలు పడకపోవడం, అజీర్తి, వాంతులు, విరేచనాలు, మలబద్ధకం, మొలలు, ఆస్తమా, దగ్గు, జలుబు, జ్వరం, అలర్జీలు, అడినాయిడ్స్, టాన్సిల్స్ తదితర సమస్యలకు జిల్లా ఆయుష్ ఆటిజం సెల్ నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా దీర్ఘకాలంగా బాధిస్తున్న మొండి వ్యాధులకు కూడా ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బాపట్ల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సేవలను పొందాలని డాక్టర్ దాసరి చంద్రశేఖర్ కోరారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం.



**భట్టిప్రోలు, పెన్ పవర్ (ఆగస్టు,06):** మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరములో యన్.సి.సి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించుట జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల నుండి 21మంది విద్యార్థులు"ఏ" సర్టిఫికెట్ పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరు గుంటూరు 10(ఏ)గర్ల్స్ బెటాలియన్ లో పరీక్ష వ్రాశారన్నారు. 10 (ఏ)గర్ల్స్ బెటాలియన్ నుండి సుబేదార్ సుఖదేవ్ సింగ్ క్యాడేట్స్ కు సర్టిఫికెట్స్ అందించారని కోటేశ్వరమ్మ తెలిపారు. ఈ పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో క్యాడేట్స్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.కోటేశ్వరమ్మ మరియు సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు, ఏ ఎన్ ఓ కె.వి లక్ష్మీ పార్వతి,తదితర ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యన్ సి సి వలన జీవితంలో క్రమశిక్షణ దేశభక్తి సోదర భావం పెంపొందునని, ఉన్నత విద్యకు తోడ్పడుతుందని క్యాడేటస్ అందరూ సక్రమ మార్గంలో నడిచి ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆకాంక్షించారు.

## వీరవల్లిలో కుటుంబంతో కలిసి ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

### ముగ్గురి పరిస్థితి విషమం





**పెన్ పవర్, కృష్ణా జిలా ఉయ్యూరు మండలం, వీరవల్లి, ఆగస్టు 06:** ఉయ్యూరు మండలం వీరవల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. వీరవల్లి పీఏసీఎస్‌లో సెక్రటరీగా పనిచేస్తున్న కారుమూరి హేమ, ఆమె భర్త బాలాజీ, కుమారుడు మెగనేశ్ కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ముగ్గురిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, వీరవల్లి పీఏసీఎస్‌లో సుమారు రూ.62 లక్షల మేర అవకతవకలు జరిగినట్లు గుర్తించిన ఆడిట్‌లో ఈ నెల 17న విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలోనే కుటుంబ సభ్యులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల ఖచ్చితమైన కారణాలు, ఆర్థిక అవకతవకలతో దీనికి సంబంధం ఉందా లేదా అనే విషయంపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 06 :** ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఐసీపీఎస్ , స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ , చిల్డ్రన్స్ హోమ్స్, విజయవాడలలో కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ విధానంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి స్థానిక అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి షేక్ రుక్సానా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 42 సంవత్సరాల మధ్య వయస్సు గల స్థానిక మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళా అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో 5 సంవత్సరాలు, దివ్యాంగ మహిళా అభ్యర్థులకు 10 సంవత్సరాల సడలింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్--1, డేటా ఎంట్రీ ఆపరేటర్--1, పార్ట్‌టైం డాక్టర్--1, ఆయా--4, ఎడ్యుకేటర్ (పార్ట్‌టైం)--2, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్/మ్యూజిక్ టీచర్ (పార్ట్‌టైం)--2, పీటీ ఇన్‌స్ట్రక్టర్ కమ్ యోగా టీచర్ (పార్ట్‌టైం)--2, హెల్పర్ (ఔట్‌సోర్సింగ్)--1. దరఖాస్తుల స్వీకరణ 11-08-2026 నుండి 18-08-2026 సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎన్టీఆర్ .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిగా నింపి, అవసరమైన అన్ని ధ్రువపత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కార్యాలయం, డోర్ నెం.31-4-29/ఎ, గద్దె పూర్ణచంద్రరావు వీధి, మారుతీనగర్, 2వ లైన్, విజయవాడ--520004 చిరునామాలో 18-08-2026 సాయంత్రం 5.00 గంటలలోపు స్వయంగా సమర్పించాలని సూచించారు. పోస్టుల అర్హతలు, వేతనాలు, ఎంపిక విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో అందుబాటులో ఉన్నాయని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి షేక్ రుక్సానా బేగం తెలిపారు

## సేవా కార్యక్రమాలతో గళ్ళా మాధవి జన్మదిన వేడుకలు



**గుంటూరు,పెన్ పవర్, ఆగస్ట్, 06:** గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వివిధ డివిజన్లలో 2,500 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు, అవయవదాన ప్రతిజ్ఞ కార్యక్రమాలు, అన్నదానం, పండ్ల పంపిణీ, చీరల పంపిణీ, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గళ్ళా మాధవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ డివిజన్లలో పార్టీ నాయకులు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, బీసీ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రజా సేవ, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ అనే లక్ష్యాలతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు గళ్ళా మాధవి జన్మదినాన్ని సేవా దినోత్సవంగా మార్చాయని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## చుండూరు అమరవీరులకు దళిత బహుజన పార్టీ ఘన నివాళి



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 6 :** చుండూరు దళితుల మారణహోమ ఘటనకు 34 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో చీరాలలో అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. చుండూరు అమరవీరుల త్యాగం సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటానికి ప్రతీక అని దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలానీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వారి పోరాట సేవలను కొనియాడారు. అనంతరం చీరాల గడియార స్తంభం కూడలి నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకులు, దళితుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. చుండూరు అమరవీరుల ఆశయ సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొంటూ, అంబేద్కర్ ఆశయాల సాధనకు, ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలానీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ ఎల్‌నినో ప్రభావం

### రైతులకు అండగా ప్రత్యేక బృందాలు




**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 06:** సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 7 నుంచి జిల్లా వ్యాప్తంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక బృందాలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి చి. తిరుమల దేవి తెలిపారు. ఆర్‌ఎస్‌కే ఇన్‌చార్జి నేతృత్వంలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆదర్శ రైతులు ప్రతి రైతును కలిసి పంటల సంరక్షణపై సూచనలు అందిస్తారు. ద్రవ జీవామృతం పిచికారి, పత్తి--మిర్చిలో అంతర పంటలు, ఖాళీ భూముల్లో పీఎండీఎస్ విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. జిల్లాలోని 37 బీఆర్‌సీ కేంద్రాల్లో సుమారు 7 వేల పీఎండీఎస్ కిట్లు, స్టిక్కీ ట్రాప్స్, ఫెరోమోన్ ట్రాప్స్‌తో పాటు ఇతర ప్రకృతి వ్యవసాయ వనరులు అందుబాటులో ఉన్నాయని ఏపీసీఎన్‌ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. రైతులు తమ గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## 700 మంది కళాకారుల చిత్రాలతో భారీ ప్రదర్శన

### సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత : పొడపాటి తేజస్వి



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 06:** గుంటూరు నగరంలో ఈ నెల 8, 9 తేదీల్లో "అమరావతి చిత్రకళా వీధి" పేరుతో రెండు రోజులపాటు ప్రత్యేక చిత్రకళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి తెలిపారు. డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీత పాఠశాలలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 700 మంది కళాకారుల చిత్రాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. యువ కళాకారులకు ప్రోత్సాహం అందించడంతో పాటు రాష్ట్ర కళా వైభవాన్ని ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. కళలు, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న తేజస్వి, గుంటూరు ప్రజలు, కళాభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## వీధి వ్యాపారి నుంచి డాక్టరేట్ వరకు చరక కుమార్ అరుదైన విజయం



**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 6 :** వీధి వ్యాపారిగా జీవనోపాధి కొనసాగిస్తూనే ఉన్నత విద్యపై అంకితభావంతో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన చరక కుమార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు నగరంలోని వీధి వ్యాపారుల సామాజిక-ఆర్థిక పరిస్థితులు: ఒక అధ్యయనంలి" అనే అంశంపై నిర్వహించిన తన పరిశోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోషియాలజీ ఒ సోషల్ వర్క్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎం. త్రిమూర్తి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. విశ్వవిద్యాలయ రీసెర్చ్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ చరక కుమార్‌కు పీహెచ్‌డీ మంజూరైనట్లు అధికారికంగా ప్రకటించారు. వీధి వ్యాపారిగా కష్టపడి జీవనోపాధి కొనసాగిస్తూనే విద్యను అభ్యసించి అత్యున్నత విద్యార్హతను సాధించడం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ విజయం వీధి వ్యాపారులు, శ్రమజీవులు మరియు యువతకు, పరిశోధక విద్యార్థుల కు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ ప్రొఫెసర్స్,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ గంగాధర్ మరియు విద్యార్థులు, అభినందనలు తెలియచేసారు

## పోలీసు ఉన్నతాధికారిపై మహిళా హోంగార్డు ఆరోపణలు

### విధుల నుంచి సస్పెన్షన్




**పెన్ పవర్, కృష్ణా జిల్లా పెనమలూరు, ఆగస్టు 06:** పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో మహిళా హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న రూపకళ పోలీసు ఉన్నతాధికారులపై సంచలన ఆరోపణలు చేశారు. ఓ ఉన్నతాధికారి ఇంట్లో పనులు చేయాలని తనపై ఒత్తిడి తీసుకువచ్చారని, అందుకు నిరాకరించడంతో తనను శిక్ష పేరుతో వారం రోజుల పాటు ఎస్పీ కార్యాలయానికి పంపించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీ కార్యాలయంలో తనతో రోజూ గడ్డి పీకించారని, తన సమస్యను వివరించేందుకు ఎస్పీని కలిసి వినతిపత్రం ఇవ్వగా ఆయన దురుసుగా మాట్లాడారని రూపకళ ఆరోపించారు. "నీకు ఉద్యోగం ఇచ్చింది స్టేషన్లలో కూర్చోవడానికి కాదు, ఉన్నతాధికారుల ఇళ్లల్లో పనిచేయడానికి" అని ఎస్పీ అవహేళన చేశారని ఆమె పేర్కొన్నారు. భర్త మరణించిన తర్వాత కారుణ్య నియామకంతో ఉద్యోగం పొందానని, ప్రస్తుతం ఆరోగ్యం కూడా సహకరించడం లేదని రూపకళ తెలిపారు. తమ కష్టాలు, సమస్యలు చెప్పుకునేందుకు వెళ్లినా అధికారులు పట్టించుకోలేదని ఆమె వాపోయారు. ఇదిలా ఉండగా, రూపకళను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు సమాచారం. గమనిక: ఇవన్నీ మహిళా హోంగార్డు రూపకళ చేసిన ఆరోపణలు మాత్రమే. సంబంధిత పోలీసు అధికారుల స్పందన ఇంకా అందుబాటులోకి రాలేదు. పోలీసు అధికారుల స్పందన వచ్చిన తర్వాత కథనాన్ని సమతుల్యంగా నవీకరించడం జర్నలిస్టిక్ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.

## ఆహ్లాదకరంగా మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 06 :** గత ఐదు సంవత్సరాలుగా మండల ప్రజా పరిషత్ సభ్యులకు సహకరించిన అధికారులకు గ్రామ సర్పంచులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు. భట్టిప్రోలు మండల సర్వసభ్య సమావేశం గురువారం పరిషత్ సమావేశాలలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ సభ్యులు ఎన్నికై నాటి నుండి నేటి వరకు మండల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్క అధికారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ 1987లో మండలాలు ఏర్పాటు జరిగిందని, మూడంచెల పద్ధతి 1995 నుండి అమలులోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు తాను తన కుటుంబ సభ్యులు ప్రజా జీవితంలో ప్రజలకు సేవ చేయటం ఆనందంగా ఉందన్నారు. జెడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరీ బాలాజీ మాట్లాడుతూ గ్రామం,మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడిన అధికారులకు ఆమె అభినందనలు తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీలు కొతరపు పద్మావతి, దున్న తిరుపతి బాబు,ఐలవరం శ్రీనివాసరావులు సభలో ప్రసంగించారు. తొలుత పలువురు అధికారులు ఆయా శాఖల వారి వివరాలను సభ ముందు ఉంచారు. అనంతరం సభ్యులందరూ గ్రూప్ ఫోటో దిగి అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కార్యదర్శులు గ్రామ సర్పంచులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో రెండింతల అభివృద్ధి.. రెట్టింపు సంక్షేమం : ప్రత్తిపాటి

**ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవమే రాష్ట్రానికి, ప్రజలకు నిజమైన బలం**

**పెట్టుబడులు వస్తేనే రాష్ట్రాభివృద్ధి, యువతకు మంచి భవిష్యత్**

**రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు అమల్లోకి వస్తే.. రూ.7.50 లక్షల కోట్ల ఆదాయం**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06 యడ్లపాడు :** రెండేళ్లలోనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు.. రెండింతల అభివృద్ధి, రెట్టింపు సంక్షేమాన్ని సాధించామని, ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవమే ప్రజలకు, రాష్ట్రానికి నిజమైన బలమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. చిలకలూరిపేట మండలం మానుకొండవారిపాలెంలో స్వయంగా ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ రెండేళ్ల విజయాలను వివరించే కరపత్రాలను వారికి అందచేశారు. అధికారుల పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం యడ్లపాడు మండలం సందెపూడి, తుర్లపాడు గ్రామాల్లో ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. స్థానికుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయితే.. ప్రభుత్వానికి రూ.7. 50 లక్షల కోట్ల ఆదాయం :** ప్రభుత్వం పదేపదే చెబుతున్న పెట్టుబడులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, బడా పారిశ్రామికవేత్తలు, గొప్ప గొప్ప కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటుచేసే తమ కంపెనీలు, సంస్థల ద్వారా కొన్ని లక్షల కోట్లను పెట్టుబడులు పెడతాయని, వాటివల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఆదాయం పెరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, యువతకు మంచి భవిష్యత్ పెట్టుబడులతోనే ముడిపడి ఉన్నాయన్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వం సాధించిన రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్ అయితే.. రాష్ట్రానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు రూ. 7.50 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. ఆ విధంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చినప్పుడే ప్రజల ఆదాయం పెరుగుతుందన్నారు. ఆర్థిక సమస్యలు లేనప్పుడు ప్రభుత్వం కూడా ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.

**ప్రాధాన్యతాక్రమంలో ఎత్తిపోతల పథకాల ఆధునికీకరణ :** నియోజకవర్గ ప్రజల సాగు, తాగునీటి అవసరాలు తీర్చే ఎత్తిపోతల పథకాల (లిఫ్ట్ లు) నిర్వహణపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ప్రాధాన్యతాక్రమంలో అన్నింటినీ ఆధునీకరిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. జేజేఎమ్ (జల్ జీవన్ మిషన్) కింద నియోజకవర్గ తాగునీటి సమస్యను పరిష్కరించబోతున్నట్టు ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రానీయమని, గత ప్రభుత్వంలా కూటమిప్రభుత్వం ప్రజల్ని గాలికొదిలేసి, గాల్లో పాలన చేయదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి 3 లక్షల కొత్త సామాజిక పింఛన్లు మంజూరు కాబోతున్నాయని, వాటి ఎంపికలో వితంతువులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దినేని సుబ్బారావు, శివరాం కృష్ణ, ముద్దన నాగేశ్వరరావు, కొల్లి వీర రెడ్డి, సొంబాబు, చౌదరి, చిగురుపాటి రాజా, నాగేశ్వరరావు, మోహన్, రంగారావు, సుధీర్, నరేష్, బాజీ, సత్యనారాయణ రెడ్డి, కొడవలి శ్రీను, చెన్నంశెట్టి సాంబశివరావు, కొత్తపల్లి వాసు, సింగర కొండయ్య,

## ముర్రు పాలు చుక్కలు వ్యాధులను నియంత్రించే రక్షణ కవచం




**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 6:** శిశువు జన్మించిన వెంటనే తల్లి ముర్రు పాలు అందించడం ద్వారా చిన్నారిని అనేక వ్యాధుల నుంచి రక్షించవచ్చని ఐసీడీఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జా పుష్పవల్లి మాట్లాడుతూ, ముర్రు పాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే అంశాలు సమృద్ధిగా ఉంటాయని అన్నారు. జననం అనంతరం తొలి గంటలోనే ముర్రు పాలు పట్టించడం అత్యంత ముఖ్యమని, తొలి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, మెరుగైన ఎదుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలే ఉత్తమ ఆహారమని వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ప్రసన్న, ఆయా రజియా, గర్భిణులు, బాలింతలు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సుపరిపాలనలో ప్రజలు మెచ్చేలా అభివృద్ధి, సంక్షేమం : ప్రత్తిపాటి

**చంద్రబాబు ఆలోచనలే... ఏపీ అభివృద్ధికి ప్రధాన మార్గాలు**

**చిలకలూరిపేట పట్టణంలో 4 వార్డుల్లో పర్యటించి, ప్రజల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వ పథకాలు, రెండేళ్ల కూటమి పాలనా విజయాలను వివరించిన ఎమ్మెల్యే**



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 06:** తనకున్న అపార అనుభవం.. దార్శనికత.. ప్రత్యేక చొరవతో కేంద్రాన్ని మెప్పిస్తూ, పెట్టుబడిదారుల్ని ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప విజయం సాధించారని, ఆయన సుపరిపాలనలో ప్రజలు మెచ్చేలా రాష్ట్రాభివృద్ధి, నిజమైన సంక్షేమం జోరుగా అమలవుతున్నాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం ఆయన చిలకలూరిపేట పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్నారు. 6, 7, 36, 37 వార్డుల్లో పలు ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ప్రజలతో మాట్లాడి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను వారికి అర్థమయ్యేలా వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు. అనంతరం ప్రత్తిపాటి స్థానికుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ మేటిగా నిలవడం - మన నాయకత్వప్రతిభకు నిదర్శనం :** జగన్ ఐదేళ్లు చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇంత త్వరగా కోలుకోవడం.. ప్రజలకు నిత్యం సంక్షేమ పథకాలు అందడం... పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం ఘనతలన్నింటికీ కారకుడు మన నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబేనని ప్రత్తిపాటి వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నందునే రెండేళ్లలోనే ప్రజల ఆదాయం.. రాష్ట్ర సంపద పెరిగాయన్నారు. ముఖ్యమంత్రికి ఉన్న అపార అనుభవం.. తిరుగులేని మేథస్సు.. దార్శనికత వల్లే ఏపీ స్వల్పకాలంలోనే భారీ పెట్టుబడుల్ని ఆకర్షించగలిగిందన్నారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో కూడా రాష్ట్రం ఈ రెండేళ్లలో గణనీయమైన వృద్ధి నమోదుచేసిందని ప్రత్తిపాటి చెప్పారు. తాజాగా పార్లమెంట్ లో వైసీపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానమిస్తూ.. వైసీపీ హయాంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే ఏపీకి విదేశీపెట్టుబడులు అధికంగా వచ్చాయని చెప్పడం, మన నాయకత్వ పటిమకు నిదర్శనమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటే.. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్ గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని ఉండదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, క్లస్టర్ ఇంచార్జి మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు ఏలూరి తిరుపతయ్య, ఆరే మల్లి, అల్లా హనుమంతరావు, పోపూరి లక్ష్మీ, షేక్ బాజీ, గుదే వెంకటరావు, రత్న రెడ్డి, ఉప్పలపాటి సురేష్, సుభాని, తొండపు హరికృష్ణ, పాములపాటి శివ కుమారి, గట్టినేని రమేష్ , గట్టినేని సాయి , ఈదర వెంకటరావు, కాసయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి. పి., షుగర్ లాంటి దీర్ఘ వ్యాధుల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**జిల్లా సేవాస్తంబ్ అధ్యక్షులు దాసరి సుధాకర్.**



**కడప ఆగస్టు 6 పతినిధి:** కడప టౌన్ పరిధిలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ఎక్కువ మంది బీపీ షుగర్ దీర్ఘ వ్యాధులతో బాధపడుచున్నారని డిఆర్ఓ మల్లికార్జున కి ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ వినతి పత్రం అందజేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్ హాస్పిటల్ పట్టణమునకు దూరముగా వున్న కారణముగ వారు రిమ్స్ కు వెళ్లలేక . పట్టణ పరిధిలో వున్న ప్రైవేట్ హాస్పిటల్ లను ఆశ్రయించి హాస్పిటల్ ఫీజులు, బ్లడ్ టెస్టులు టాబ్లెట్స్ కు గాను ఎక్కువ వ్యయం చెల్లిస్తున్నారు. వాళ్ళ నిమిత్తం ఒక ప్రత్యేక ప్రభుత్వ హాస్పిటలు కడప కలెక్టరేట్ లో గాని పాత రిమ్స్ లో గాని ఏర్పాటు చేసి బి. పి. షుగర్ వున్నా ప్రభుత్వ ఉద్యోగులకు చికిత్స అందించి రక్త పరీక్ష లు మాత్రలు ఉచితంగ ఇవ్వాలని కోరారు. దీనివలన ఉద్యోగుల మెడికల్ రియింబుర్స్?స్మెంట్ కొంత శాతము ప్రభుత్వం నకు తగ్గుతుందని ఈ మేరకు డి ఆర్ ఓ కి తెలియజేసినారు. డిఆర్ఓ సానుకూలముగా స్పందించి, సదరు విన్నపమును కడప రిమ్స్ సూపరింటెండెంట్ కి తదుపరి చర్యల నిమిత్తము పంపడం జరిగినదన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రిలే నిరాహార దీక్ష

**నారా లోకేష్ రాజీనామాకు మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్**




**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 06 :** మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టాయి. రాష్ట్రంలో నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ, యువతకు అండగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**'దగా డీఎస్సీ'పై సీబీఐ విచారణ జరగాలి :** మెగా డీఎస్సీ పేరుతో ప్రభుత్వం దగా డీఎస్సీకి తెరలేపిందని, నియామకాల్లో భారీ కుంభకోణం జరిగిందని విడదల రజిని తీవ్రంగా ఆరోపించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత కూడా మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం చేస్తూ, ఏజెంట్లు మరియు అధికారుల ద్వారా రూ. 10 నుంచి 15 లక్షలు వసూలు చేసి ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆమె మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటాలో సైతం పారదర్శకత లోపించిందని, పాత ఆటలను కూడా అందులో చేర్చి తమకు కావాల్సిన వారికి ఉద్యోగాలు ఇచ్చుకుంటున్నారని ఈ స్కామ్‌పై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి :** పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వైఎస్సార్, జగన్మోహన్ రెడ్డిలు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని నీరుగారుస్తోందని మాజీ మంత్రి విమర్శించారు. గత ఎనిమిది క్వార్టర్లుగా (రెండేళ్లుగా) ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు కడితేనే సర్టిఫికెట్లు, హాల్ టికెట్లు ఇస్తామంటూకాలేజీయాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని, వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. అలాగే, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**నాలుగు రోజుల పాటు నిరసనలు :** యువతకు అండగా ఉండేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని, ఇది కేవలం రాజకీయాల కోసం చేస్తున్న పోరాటం కాదని విడదల రజిని స్పష్టం చేశారు. యువత పక్షాన పోరాడేందుకు నియోజకవర్గంలో నాలుగు రోజుల పాటు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని ఆమె ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమాలు చిలకలూరిపేట టౌన్, యడ్లపాడు, నాదెండ్ల, చిలకలూరిపేట రూరల్ మండలాల్లో జరుగుతాయని అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యక్ష పద్ధతికి బదులు, తమకు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో పరోక్ష పద్ధతిని అమలు చేయాలని అధికార పార్టీ చూస్తోందని ఆమె విమర్శించారు.

## బిజెపి మండల సమావేశం



**కడప ఆగస్టు 6 ప్రతినిధి:** కడప నగరం శంకరాపురం బిజెపి మండల సమావేశం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బిజెపి సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల కు సంబంధించిన శంకరాపురంలో అన్ని మండల కమిటీలు బూత్ కమిటీలతో మాట్లాడి దిశా నిర్దేశ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కిరణ్, ఉపాధ్యక్షులు గజ్జల రామకృష్ణారెడ్డి బిజెపి నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు విజన్.. జగన్ పాయిజన్ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 06 :** ఆంధ్రప్రదేశ్ కు సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ అని, జగన్ విధానం పాయిజన్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక 55వ వార్డు కాకుమానువారితోటలో రెండేళ్ల పాలనపై నమ్మకం-అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా మన ఇంటికి- మన నసీర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగాయని, ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యోగావకాశాల సృష్టి కొనసాగుతుండగా మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ఎక్కువ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ప్రజల్లో ఎలాంటి అసంతృప్తి లేకుండా అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధ్వంసకర శక్తులు ఉన్నాయని, అందుకే ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు నేరుగా వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్, ప్రతి గడపకు చేరుకుని ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో మోకాళ్ల లోతు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన పరిస్థితులను మార్చేశామన్నారు. డివిజన్ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి దూర ప్రాంతాల వరకు మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తున్నామన్నారు. సంక్షేమ రంగంలో తల్లికి వందనం, సీఎం రిలీఫ్ ఫండ్, ఉచిత వైద్య శిబిరాలు తదితర పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలంగా నిర్లక్ష్యానికి గురైన పూడికతీత పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పూర్తి చేశామని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే రూ.350 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కేవలం రోడ్లు, డ్రెయిన్లకే పరిమితం కాకుండా పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిట్టాబత్తిని చిట్టిబాబు గోళ్ల ప్రభాకర్, దినేష్, వంగర ఏడుకొండలు, రత్నం, నాని, విజయ్ పాల్, బాబు, శ్రీనివాస్ అల్లాడి రామయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**బందోబస్తు విధులపై పోలీసు అధికారులకు ఎస్పీ ఉమామహేశ్వర్ బ్రీఫింగ్**



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 6 :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చేనేత సేవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. కార్యక్రమంలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ గురువారం సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి, సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. సెక్టార్ల వారీగా విధుల నిర్వహణ, బాధ్యతలు, భద్రతా చర్యలపై అధికారులకు సవివరంగా వివరించారు. హెలీప్యాడ్, సభా ప్రాంగణం, గ్యాలరీలు, కేడర్ సమావేశ ప్రదేశం, ప్రవేశ ద్వారాలు, ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణ మార్గం, రూఫ్‌టాప్‌లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ మళ్లింపు కేంద్రాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బీడీ బృందాలు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే సభా ప్రాంగణంలోకి అనుమతించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ద్వారా సభా ప్రాంగణం, గ్యాలరీల పరిస్థితులను కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేసి, వీఐపీల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని అధికారులు వైర్లెస్ సెట్ల ద్వారా నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినా, గైర్హాజరైనా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ బ్రీఫింగ్‌లో ప్రకాశం జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్) సి. హెచ్. వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఎ. సత్తిరాజు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్‌తో పాటు బందోబస్తు విధులకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై అనిల్ ప్రసన్నకుమార్ విమర్శలు

**కోవూరు పెన్ పవర్ ఆగస్టు 6 :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కోవూరు లో మాజీ మంత్రులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి డాక్టర్.పి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, న్యాయవాదులు, నాయకులు కార్యకర్తలు.. పాల్గొన్నారు



# విజయవాడలో ఉద్రిక్తత.. టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య ఘర్షణ

అమరావతి : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి . టీడీపీ, వైసీపీ నాయకులు పరస్పర ఆందోళనలు నిర్వహించడంతో డీఎస్సీలో అవకతవకలు జరిగాయని,సంబంధిత మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ ముత్యాలంపాడులో వైసీపీ దీక్షకు పిలుపునిచ్చింది. వైసీపీ దీక్షకు వ్యతిరేకంగా టీడీపీ నాయకులు నిరసనకు దిగారు. చంద్రబాబు, లోకేష్‌పై దుర్భాషలాడారంటూ వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ శిబిరం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే బొండా ఉమా, ఆయన అనుచరులు వైసీపీకి చెందిన టెంట్లను బలవంతంగా తొలగించారు. విజయవాడ పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితులను చక్కదిద్దారు. కాగా డీఎస్సీ అవకతవకలపై గురువారం నియోజకవర్గాల వారీగా రిలే దీక్షలకు పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు.




**పెళ్లకూరు, పెన్ పవర్,ఆగస్టు 6:** చెప్పేవాళ్లు చెప్పించుకుంటే విడ్డూరంగా ఉంటుంది. ఇతరులకు చెప్పడానికే గాని ఈ నీతులు మాకు కాదు అనుకుంటే వాళ్ళంతరాత్మకే వదిలేద్దాం.. ఇటీవల కాలంలో రెవిన్యూ రికార్డులు దగ్ధమైపోతున్నాయి. రికార్డులు తారుమారు అయిపోతున్నాయి. రికార్డులు కనబడకుండా పోతున్నాయి. రికార్డులు వర్షాలకు తడిసిపోయినాయి. అనే వార్తలు ఇటీవల ప్రముఖంగా పత్రికలలో ప్రధాన వార్తలుగా వచ్చాయి వస్తూనే ఉన్నాయి. అనేకమంది ఉన్నత అధికారులు కేసులు ఎదుర్కొంటున్నారు. సస్పెండ్ అవుతున్నారు. విచారణలు కొనసాగుతున్నాయి. ఇన్ని జరుగుతున్నప్పటికీ బాధ్యత కలిగిన అధికారులు గాడిలో పెట్టాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండడం సమస్యలు ఉన్న ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో సమస్యలు ఉన్న ప్రభుత్వం పరిష్కరించబడింది మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు అనే ధోరణిలో అధికారులు వ్యవహరిస్తూ ఉండడంతో విలువైన రెవెన్యూ రికార్డులు భద్రత లేక భవిష్యత్తులో అనేకమంది రైతులకు సంబంధించి విలువైన భూ రికార్డులకు జవాబు దారి ఎవరు అనే మీమాంస ప్రజలలో నెలకొని ఉంది. వివరాల్లోకెళ్తే పెళ్లకూరు మండలం రెవెన్యూ కార్యాలయంలో గుట్టలు గుట్టలుగా తడిసిపోయి ఉన్నా రెవిన్యూ రికార్డులు మూటలు కట్టేసి ఎక్కడికి ఎక్కడ పడి ఉన్నటువంటి రికార్డులు దర్శనమిస్తున్నాయి. ఓ పక్క రికార్డులు ఆధునికరిగించుకోవాలి. వాటిని భద్రత పరుచుకోవాలి. రికార్డులలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారి మీదైనా చర్యలు తప్పవని రెవెన్యూ శాఖామంత్రి ఓ పక్క చెబుతున్న మమ్మల్ని ఏం చేస్తారులే అనే ధోరణిలో అధికారులు ఉండడం విడ్డూరంగా ఉంది. కిందిస్థాయి వాళ్లని ఏమో రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలి. సమస్య ఏదైనా ఉంటే మా దగ్గరికి తీసుకొని రండి అనే అధికారులు మండల స్థాయిలో ఉన్న ఉన్నత అధికారులు రికార్డులను జాగ్రత్తగా ఉంచుకోవలసిన అవసరం లేదా..? సమస్య ఏదైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలి కదా! వాస్తవంగా అయితే రెవిన్యూ కార్యాలయము ఎప్పుడు కుప్పకూలుతుందో అనేటువంటి శిథిలావస్థలో పురాతన భవనం ను తలపిస్తుంది. వర్షం వస్తే అన్నీ గదులు ఉరుస్తున్నాయి. ఎప్పుడు కులుతుందో అని సిబ్బంది భయాందోళనలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అదనపు భవనంకు ప్రభుత్వంకి సిఫారస్తు చేయాలి. లేదా ఎక్కడన్నా అద్దె భవనం చూసుకోవాలి ఈ పనులు చేయని కారణంగానే రికార్డులు ఏమవుతాయి అన్నా ఆందోళన సిబ్బందిలో భద్రతాభావం కలుగుతున్నాయి. పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలి అని స్వచ్ఛభారత్ పేరుతో నిధులు ఇచ్చి పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బందికి చెప్పే అధికారులు తాము ఉన్నన్నా రోజులు ఉన్న పరిసరాలలో శుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకొని తమ ఆదర్శంగా ఉండవలసిన అవసరం లేదా తాము ఇతరులకు చెప్పడానికే తప్ప తమకు ఏమాత్రం కాదు అనే ధోరణి పెళ్లకూరు మండల రెవెన్యూ కార్యాలయం పరిసరాలను చూస్తే ఎవరికైనా అర్థం కాక మానదు. అయితే ప్రభుత్వంలో ఉన్నటువంటి ఉన్నత అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు చేసి కార్యాలయంలో ఉన్న సమస్యలను సిబ్బంది పనితీరును పరిశీలించి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడంలో ఉన్నత అధికారులు కూడా నిర్లక్ష్యం ధోరణి ప్రదర్శించడంతో ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. హనీ మండల ప్రజానీకం భావిస్తుంది... పరిస్థితి ఇలా ఉన్నా తహసీల్దార్ అగ్రికల్చర్ భవనం నుండి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని కార్యాలయంలో మౌలిక వసతులు కల్పించడం రికార్డులకు భద్రత కల్పించడం సిబ్బంది పై తగు చర్యలు తీసుకుంటే ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి చెపుతున్న మాటలకు అర్థం ఉంటుందని మండల ప్రజలు భావిస్తున్నారు.

# జొన్నవాడ సెంటర్‌లో ట్రాఫిక్ జామ్.. ప్రజలకు నరకయాతన!

### రోడ్డు మార్జిన్ ఆక్రమణలతో వాహనాల కదలికకు తీవ్ర అంతరాయం
### నిన్న సాయంత్రం నుంచి రోడ్డుకు అడ్డంగా నిలిచిన ట్యాంకర్.. పట్టించుకోని అధికారులు
### ఉదయం పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ట్రాఫిక్ బందకాల్లో గంటల తరబడి నిరీక్షణ



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 6 :** జొన్నవాడ సెంటర్‌లో గురువారం ఉదయం తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది. రహదారి మార్జిన్‌లను ఆక్రమించడంతో పాటు, నిన్న సాయంత్రం నుంచి రోడ్డుకు అడ్డంగా ఒక ట్యాంకర్ నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు బయలుదేరిన ప్రజలు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు పెరగడం, తోపుడు బండ్లు,భారీ వాహనం రోడ్డును అడ్డుకోవడంతో వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు కూడా నెమ్మదిగా కదలాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జొన్నవాడ సెంటర్‌లో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారంపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వెంటనే రోడ్డు ఆక్రమణలను తొలగించి, రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్యాంకర్‌ను తొలగించి, ట్రాఫిక్‌ను సక్రమంగా నియంత్రించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీ చెంగాళమ్మ వారికి సారె సమర్పించిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 6 :** పవిత్ర ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ చెంగాళమ్మవారికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ దంపతులు సారే సమర్పించారు.అమ్మవారికి సంప్రదాయబద్ధంగా సారె (పట్టు చీర,పసుపు,కుంకుమ,మంగళ ద్రవ్యాలు) సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సుభిక్షం,శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,పార్థసారథి దంపతులతో పాటు మాజీ ఎంపీ నెలల సుబ్రహ్మణ్యం,అమృత సరళ దంపతులకు వేదాశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,భక్తులు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# 2 ఏళ్ల నమ్మకం తో ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు: ఎమ్మెల్యే ఏలూరి



**చిన్నగంజాం, పెన్ పవర్, ఆగస్టు 6 :** గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరాయని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా గురువారం చిన్నగంజాం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గత రెండేళ్లలో ప్రజలకు అందించిన ఆర్థిక సహాయం, వివిధ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ షమీమ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహించి మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి : మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట,పెన్ పవర్, ఆగష్టు 6:** డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించడం తోపాటు అందుకు బాధ్యత వహించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గురువారం నాయుడుపేట పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డి ఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలు వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడినట్లేనని విమర్శించారు.ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమాలకు రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసి వారి భవిష్యత్తును కాపాడాలని కోరారు. రిలే నిరాహార దీక్షలలో భాగంగా మొదటి రోజు తడ మండల నాయకులు దీక్షలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం



చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షా శిబిరం వద్ద నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. సాయంత్రం మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య దీక్షలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు నిమ్మరసం అందించి తొలి రోజు రిలే నిరాహార దీక్షను విరమింపజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత, విద్యార్థుల సమస్యలను విస్మరిస్తూ ప్రజావ్యతిరేక విధానాలతో ముందుకు సాగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ అబ్జర్వర్ బిరుదవోలు శ్రీకాంత్ రెడ్డి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఎస్.ఈ.సీ సభ్యులు దబ్బల శ్రీమంత రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి వేణు,నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, పెళ్లకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పాలేటి నాగార్జున,నియోజకవర్గ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్న శ్రీ,తడ మండల అధ్యక్షులు ఆర్ముగం,దొరవారిసత్రం మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, నాయకులు మునస్వామి నాయుడు,ఒబ్బు.వెంకటరత్న, చదలవాడ కుమార్,అలవల సురేష్,మమత,తేజ రెడ్డి, పేర్నాటి రాహుల్, రాయపు శేఖర్,నెలవల రవి,వరకళా చంద్రా,లక్ష్మీ ప్రసన్నకుమార్ రెడ్డి,రమేష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు సరిత,సునీల్,కన్మని,తిరుమల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 6 తేదీ నుండి 14వ తేదీ వరకు పాదయాత్ర : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)

**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 6 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 6 తేదీ నుండి 14వ తేదీ వరకు జరుగు పాదయాత్రలో భాగంగా ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పట్టణంలోని సాయి నగర్ సరసమ్మ కథ చిన్న సత్రం లోపాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర ఉద్దేశించి నియోజకవర్గం కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు ధర్మం నియంత్రించ లేకపోవడం సార్వత్రిక విద్యను అందుబాటులోకి తేవకపోవడం నీటి పరీక్షలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం అయినందువలన వీటిని ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి తొత్తులా మాట్లాడడం ఇది సౌభయం కాదని తెలిపారు. అదే విధంగా సాయి నగర్ లోనే గిరిజన కాలనీలకు రోడ్లు, త్రాగునీరు మౌలిక వసతులు కల్పించాలని ఈ నెల 14వ తేదీ ఆర్డిఓ ఆఫీస్ నందు స్థానిక సమస్యలపై ధర్నా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే శ్రీనివాసులు, నాగేంద్ర, సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ ఆనంద్ బాబు సహాయ కార్యదర్శులు బాలు లక్ష్మీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాలయ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి. చెంచమ్మ, సీనయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

